# ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు పెంచండి

- నాణ్యత ప్రమాణాలు కాపాడండి
- కౌన్సిలింగ్ తరగతుల ప్రారంభం సమయానికి చర్యలు తీసుకోండి
- గుర్తింపు పొందిన సంఘం తల్లిదండ్రులు నారా లోకేష్‌కు విన్నపం



**నంద్యాల విద్య, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు పెంపు చేయాలంటే వివిధ యూనివర్శిటిల విచారణ రిపోర్టులపై స్వేతపత్రం విడుదల చేయాలని నాణ్యత ప్రమాణాలు కాపాడాలని కౌన్సిలింగ్ తరగతుల ప్రారంభం అలస్యం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు ది పేరెంట్స్ అఫ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నరహరితో పాటు 60 మంది 26 జిల్లాల గుర్తింపు పొందిన సంఘం విద్యార్తుల తల్లిదండ్రులు ఉత్తరం ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విన్నవించుకున్నారు. నంద్యాల జిల్లాలోని జవహార్ నాయక్, శివశంకర్, చంద్రశేఖర్, కర్నూలు జిల్లాలోని సత్యనారాయణ, ఉశేని, నాగసైదయ్యతో పాటు పలువురు విన్నవించుకున్నారు. అందులో భారత సాంకేతిక మండలి అనుమతితో ఉండాల్సిన ఇంజనీరింగ్ కళాశాలలు (ఏఐసిటీఈ)అనుమతి లేకున్నప్పటికి చాల ఇంజనీరింగ్ కళాశాలలు నడుస్తున్నాయనేది వాస్తవమని దీనిపై విచారణ జరపాలన్నారు. కౌన్సిలింగ్ వెబ్‌సైట్‌లో కళాశాలల కోర్సుల వివరాలు వుంటేనే విద్యార్థుల అప్సన్స్ పొందగలరు, కౌన్సిలింగ్ ప్రకటించక ముందే వివిధ యూనివర్శిటీల సీట్ల పెంపు జరుగుతుందని వాపోయారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు నియమ నిబంధనలకు విరుద్దంగా ప్రధాన సిఈసి ఈసి వంటి కోర్సులకు కన్వీనర్ కోటాలో భర్తీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి లక్షలాదిరూపాయలు ఫీజులు వసూలు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇతర విభాగాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు పూర్తిగా లేకపోయినప్పటికి అయా కళాశాలల్లో సీట్ల సంఖ్యపెంచడం ఎంతరకు సమంజసమని ప్రశ్నిస్తున్నామని పేర్కొన్నారు. ఈవిషయాలను దృష్టిలో పెట్టుకొని ఉన్నత విద్యకు సంబంధించి విద్యార్థుల సంక్షేమాని దృష్టిలో వుంచుకొనితక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఇతర రా ష్ట్రాలకు తరలిపోకుండా కౌన్సిలింగ్, కళాశాలల ప్రారంభం అలస్యం కాకుండా వెంటనే కళాశాలలు ప్రారంభించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారా లోకేష్‌కు ఉత్తరం ద్వారా విన్నవించుకున్నారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి




**ఆదోని రూరల్, జూన్ 27, ప్రభాతవార్త**

అధిక పెట్టుబడులతో వ్యవసాయం భారమై దిక్కుతోచని స్థితిలో ఉన్న కౌలు రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, రైతుసంఘం సీనియర్ నాయకులు లక్ష్మంరెడ్డిలు అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయంపై ఆధారపడి 80శాతం మంది జీవనం కొనసాగిస్తున్నారని జనాభా పెరుగుదలకు అనుగుణంగా భూమి తగ్గిపోవడంతో సొంత భూమిలేని నిరుపేద రైతులు కౌలుకు తీసుకుని వ్యవసాయం సాగిస్తూ పండ్లతోటలు, కూరగాయలు వివిధ రకాల వాణిజ్య పంటలను సాగు చేసి పంటలు పండిస్తున్నారన్నారు. రైతులు, కౌలు రైతులకు 90శాతం రాయితీతో విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎల్లప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, కవులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, డికెఎంయు మండల అధ్యక్షులు కంగన్న, సిపిఐ పెద్దకడుబూరు మండల కార్యదర్శి వీరేష్, ప్రజానాట్య మండలి నాయకులు శివరాములు, ఏఐటియుసి నాయకులు షేక్షావలి, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్, బసాపురం ఈరన్న, చిన్న హరివాణం మల్లేష్, దొడ్డనగేరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించారు-మీకు సేవచేస్తా

**(మొదటి పేజీ తరువాయి ) :** చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దాలంటే కొంత సమయం పట్టుతుందని అంత వరకు ప్రజలు ఓపికతో ఉండాలని పేర్కన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దలన్నింటిని తూచా తప్పకుండి నేరవేర్చడం జరుగుతుందని మాట్లడారు. నియోజకవర్గంలో సమస్యలన్నింటిని అంచెలంచెలుగా పరిస్కరించే విధంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. మన గ్రామాలు, మండలాలు, ఊర్లు అబివృద్ధి దిశగా ముందుకు పోవాలంటే మీరు అందరు సహకరించాలని తెలిపారు. ప్రజలకు బుడ్డా వంశం మాట ఇస్తే తప్పకుండా నేరవేర్చడం జరుగుతుందని ఎంత కష్టానికైన నిలబడగలుగుతుందని పేర్కన్నారు. మనమందరం మన ప్రభుత్వంలో మనకు కావాల్సిన సమస్యలను పరిస్కారించుకుందామని చెప్పారు. అందరి అశీర్వాదంతోనే ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా శ్రీశైలం నియోజకవర్గం బాధ్యులు యుగంధర్‌రెడ్డి, స్థానిక తేదేపా నాయకులు వి.పి.ఏ.బెంజమేన్, అదుసుమల్లి సుబ్బారావు, జంకె రామసుబ్బారెడ్డి, గుండయ్య, ఉమా, ప్రవిణ్, నాగేళ్ల సురేష్, ఎ.మల్లికార్జున, గాధం మల్లేష్, తదితరులు పాల్గోన్నారు.

## విత్తనాల దుఖాణాలను అకస్మికంగా చెక్ చేసిన ఎఓ



**కోవెలకుంట్ల, జూన్ 27, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న విత్తనాల షాపులను ఎఓ నిరంజన్ అకస్మికంగా చెక్ చేశారు. ఈసందర్బముగా అయా దుఖాణాల్లో ఉన్న విత్తనాల రకాలను, రికార్డులను అలాగే బ్రాండెడ్ విత్తనాలను కూడా తనికీ చేశారు అందులో బాగంగా మొక్క జోన్న కంది విత్తనానలు శాంపిల్ఓ తీసి ల్యాబ్‌కు పరిక్షల నిమిత్తము పంపారము అలాగే ప్రతి షాపులో ఉత్పత్తు స్టాక్, బోర్డు విధిగా ప్రదర్శించాలని అలాగే బిల్ బుక్కుస్టాక్ రిజిష్టరు అప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా అదిక దరలకు విత్తనాలను విక్రయిస్తే చర్యలు ఉంటాయని ఎఓ చెప్పారు.

## డిఎస్సీ-24కు వయోపరిమితి 48 సంవత్సరాలకు పొడిగించాలి



**నంద్యాల విద్య, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత డిఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదలకు సిద్దమయిన సమయంలో అభ్యర్థుల వయోపరిమితి సడలింపును 48 సంవత్సరాలకు పొడిగించాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎస్ఎండి రఫీ పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కూటమి ఎన్నికల్లో మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామి మేరకు డిఎస్సీ ఏర్పాటు స్వాగతిస్తున్నామన్నారు. 6 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో డిఎస్సీ లేనందున నిరుద్యోగులు ఎంతో మంది ఉద్యోగాల కోసం ఎదురుచూసి వయోపరిమితి దాటిపోయిందని పేర్కొన్నారు. ఈసందర్బంగా వారి వయసుకు 48 సంవత్సరాలుపెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్‌కు నిరుద్యోగుల తరుపున వాపోతున్నామన్నారు. డిఎస్సీకి 44 ఏళ్ళ నుంచి 48 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ముందుగా నెలరోజుల్లో టెట్ పరీక్షలు ఆ తరువాత రెండు నెలల్లో డిఎస్సీ ప్రక్రియను పూర్తిచేయాలని వారు కోరారు. నిరుద్యోగ అభ్యర్థుల నుంచి కోచింగ్‌ల పేరిట కొంత మంది వ్యక్తులు భారీ దోపిడికి పాల్పడే అవకాశాలున్నాయని ప్రభుత్వమే నిరుద్యోగులకు ఉచితంగా డిఎస్సీ కోచింగ్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని వారు కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు, జూన్ 27, ప్రభాతవార్త:** మున్సిపాల్టి పరిధిలో ఇంజనీరింగ్, దినసరి కార్మికులుగా పని చేస్తున్న వారి సమస్యలను పరిష్కారించాలని కోరుతు శాసనసభ్యులు గిత్తా జయసూర్యకు సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కె.బాస్కర్‌రెడ్డి, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ఇంజనీర్ కార్మికులకు వేతనాలు పెంచాలని వారి సమస్యలు పరిష్కారించాలని గత ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అలాగే దినసరి కూలీలుగా 10సంవత్సరాలుగా పని చేస్తున్న 52 మంది కార్మికులను ఆప్కోసులో కలిపి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. సర్వార్‌ఖాన్, మారన్న, లలితకుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్‌కు పునాది విద్య..




**మిడుతూరు, జూన్27, ప్రభాతవార్త;** పిల్లల బంగారు భవిష్యత్‌కు పునాది విద్య అని, ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ఎంతో అవసరమని నంద్యాల జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల అన్నారు. మండలంలోని మాసాపేట మజారా గ్రామమైన ఉప్పలదడియ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 5 సంవత్సరాలు, మూడు సంవత్సరాల చిన్నారులను బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులకు గ్రేడియేషన్ జరిపి అదేవిధంగా మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించే కార్యక్రమం చేపట్టామన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మానసిక, శారీరక, సాంఘిక ఎదుగుదలకు తల్లిదండ్రులు తోడ్పడాలన్నారు. అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యను, పౌష్టికాహారం, ఆటపాటలు, ఆరోగ్యం గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటామన్నారు. ముఖ్యంగా చిన్నప్పటి నుంచి చిన్నారులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, దానితోపాటు విద్య తోడైతే భవిష్యత్ వారికి బంగారు బాటవుతుందన్నారు. చిన్నారులు భవిష్యత్‌లో విజయం సాధించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది పడకుండా టీచర్లు, ఆయాలు తమ బాధ్యయలు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, రేణుక, సీడీపీఓ కోటేశ్వరమ్మ, ఎంఈఓ శ్రీనాథ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి



**పాములపాడు, జూన్ 27, ప్రభాతవార్త:** గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ విద్యాసాగర్ పంచాయితీ కార్యదర్శులకు అదేశించారు. గురువారం మండలంలోని తుమ్మలూరు, కృష్ణారావుపేట గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామంలోని పాఠశాల అవరణలో ఏర్పాటుచేసిన తాగునీటి ట్యాంకు పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలని సూచించారు. తాగునీటి ట్యాంకులపై శుభ్రపరిచిన తేదిలను వేయాలన్నారు. అతిసారా ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ వరప్రసాద్, ఏఈ అనిల్, పంచాయితీ కార్యదర్శి కళ్యాణ్ తదితరులున్నారు.

## వందేమాతరం ఓ ఐక్యతా భావం




: డోన్‌లో ఘనంగా బంకించంద్ర చటర్జీ జయంతి

**డోన్, జూన్ 27, ప్రభాతవార్త :** వందేమాతరం భారతదేశ ప్రజలను ఐక్యతారాగం వైపు నడిపించే ఓ ఉద్వేగభరితమైన ఉద్యమగీతమని డోన్ పట్టణంలోని పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. సుబ్బారెడ్డి అధ్యక్షతన జడ్పీ హైస్కూల్‌లో గురువారం వందేమాతరం సృష్టికర్త బంకించం ద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు బాబు మాట్లాడుతూ ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో చటర్జీ అగ్రగణ్యుడన్నారు. బెంగాలీ సాహిత్యాన్నే కాకుండా భారతీయ సాహిత్యాలను ఆయన ఒక శతాబ్దంపాటు ప్రభావితం చేసారని చెప్పారు. ఆనంద్‌మఠ్ అనే నవలనుంచి గ్రహించిన గేయం స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఎంతోమందికి చైతాన్యన్ని, ఉద్యమ స్పూర్తిని ఇచ్చిందని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మ్య, రవిశేఖర్, శ్రీనివాసులు, రాధ, జయసుబ్బరాయుడు, సుభాన్, మధుసూదన్‌రెడ్డి, భూకాంతరెడ్డి, సుబ్బరాయుడు, ఎస్తేరమ్మ, రఘునాథ్, సురేష్, దేవేంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, భారతి, లీలావతమ్మ, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యం



**కోడుమూరు, జూన్ 27, ప్రభాతవార్త :** వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యమని కోడుమూరు గ్రౌండ్ బ్యాచ్ అధ్యక్షుడు రామక్రిష్ణ యాదవ్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రౌండ్ బ్యాచ్ సభ్యులంతా రెండవ సారి కూడా రామక్రిష్ణ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రామక్రిష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం అరగంట సేపు అయినా కాలినడక నడవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే ఎన్ని రకాల మందులను వినియోగించినా వాటి వల్ల కొంత వరకు ఉపసమనం కలుగుతుంది కానీ పూర్తి స్థాయిలో ఆరోగ్యవంతులు కారని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు, వాకింగ్, యోగా, ప్రాణాయమం చేస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలనిన సూచించారు. అనంతరం సభ్యులు అంతా అధ్యక్షుని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ బ్యాచ్ సభ్యులు అనంత రామక్రిష్ణ, క్రిష్ణ, జీతూరి నాగరాజు, నాగేశ్వరరెడ్డి, గోట్ల నాగరాజు, నేష సురేష్, ముదుములగుర్తి సురేష్, ప్రసాద్, చింతా నాగరాజు, మాబాష, పరమేష్, పృద్వీ, రామాంజినేయులు, శేఖర్, సాయిరాం సురేష్, రాజశేఖర్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులొస్తున్నాయ్...జాగ్రత్త...



**డోన్, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రస్తుతం వాతావరణం మార్పులు చెందుతూ వర్షాకాలం వస్తుందని ఇటువంటి పరిస్థితుల్లో సీజనల్ వ్యాదులు ప్రభలే ప్రమాదముందంటూ విద్యార్థులకు అవగాహన కల్పించు కార్యక్రమాన్ని పట్టణంలోని జడ్పీ హైస్కూల్ పాతపేటలో గురువారం చేపట్టారు. ప్రజారోగ్యశాఖకు చెందిన హెల్త్ అసిస్టెంట్ సునీత ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాదులగురించి తెలియజేస్తూ నీటిని వేడిచేసుకుని తాగాలని సూచించారు. అంతేగాకుండా వర్షాకాలంలో మురికినీరు నిల్వ ఉన్నచోట దోమలు ఆవాసాలను ఏర్పాటుచేసుకుంటాయని వాటివల్ల ఆహారం కలుషితమై రోగాల బారినపడి ఆరోగ్యం దెబ్బతింటుందని అందుకే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాల సీజన్‌లో డయేరియా వ్యాది ప్రభలే ప్రమాదముందని అందుకే వేడినీటిని తాగాలని విజ్ఞప్తిచేసారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటలక్ష్మి, వెంకటరమణ, లక్ష్మయ్య, రవిశేఖర్, శ్రీనివాసులు, రాధర, జయసుబ్బరాయుడు, సుభాన్, మధుసూదన్‌రెడ్డి, సుబ్బరాయుడు, సంజీవరెడ్డి, భూకాంతదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్



**తుగ్గలి, జూన్ 27, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన సిబ్బందితో కలిసి డయేరియా నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే తక్షణమే వారు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, కమ్యూనిటీ హెల్త్ ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండ రోజు వాటర్ ట్యాంకులను పంచాయతీ కార్యదర్శులతో కలిసి హెల్త్ సిబ్బంది పరిశీలిస్తూ ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేయించాలన్నారు. అలాగే పైపులు ఎక్కడైనా లీకేజ్ అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు కానీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లకు తెలియజేసి రిపేరు చేయించాలని సూచించారు. జూలై 1 నుండి సంబంధిత అధికారులతో కలిసి డయేరియా నివారణపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు నీరు వేడి చేసుకుని తాగాలన్నారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులకు డయేరియా లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండ ఆసుపత్రులకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అన్నపూర్ణ, పిహెచ్ఎన్ సరస్వతి, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణయ్య, నాగమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 1,2 తేదిల్లో ఉచిత చెవి ముక్కు,గొంతు,చర్మవ్యాదుల వైద్యశిబిరము



**నంద్యాల, హస్పటల్ 27, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని సంజీవనగరుగేటు సమీపములో ఉన్న తిరుమల పునీత్ అసుపత్రిలో జూలై 1,2 తేదిల్లో ఉచిత వైద్యశిబిరము నిర్వహిస్తున్నట్లు డాక్టరు హరిత, డాక్టరు అనీల్‌కుమారులు చెప్పారు. ఈ సందర్బముగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ నంద్యాల సంయుక్తంగా నిర్వహణలో జూలై 1.2 తేదిలో డాక్టరు సత్యనారాయణరావు, జ్ఞాపకార్థము ఉచిత వైద్యశిబిరముఏర్పాట్లు చేస్తున్నట్టు అయన చెప్పారు. నంద్యాల ప్రజలందరికి సత్యనారాయణ సుసరిచితులే అయన జ్ఞాపకార్థము ప్రతి ఏటా ఉచిత వైద్యశిబిరము నిర్వహిస్తున్నామని అన్నారు. అయన జీవిత అశయము పేద ప్రజలక ఉ మంచి వైద్యం అందించాలని చెప్పేవారన్నారు. ప్రతి ఒక్కరికి చెవి,, ముక్కు, గొంతు, చర్మం ముఖ్యమైనవి ఇవన్నీ బాగున్నపుడే మనిషి ఉత్సాహంగా ఉంటారని అన్నారు. ఉచిత వైద్యశిబిరములో చెవి, ముక్కు, గొంతె వ్యాదులకు సంబందించిన చెవిలో చీము కారుట, వినికిడి సమస్యలు ముక్క దిబ్బడదూలము వంకర, తమ్ములు ముక్కల్లో నీరు కారుట, ముక్కులో కోనులు కండలు గలికెలు గొంతు సమస్యలు, చర్మ వ్యాదులకు సంబందించిలేజర్ హేర్ రిమోవల్ డెర్మారోరల్ ఫార్ పింపుల్ స్కార్స్ పులిపిర్లు మొటిమలకు నల్లమచ్చులు, ముఖంపైన గుంతలు తెల్ల పొడులు అవాంచిత రోమాలు లేజర్ పద్దతి ద్వారా తొలగించట ఉచితంగా వైద్యం చేయడము జరుగుతుందని చెప్పారు.

## హాస్టల్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

- హాస్టల్ వార్డెన్ సుంకన్న



**తుగ్గలి, జూన్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలో ప్రవేశానికి ఎస్‌సి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ హాస్టల్ వార్డెన్ సుంకన్న కోరారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్నందున పెండేకల్ ఆర్ఎస్‌లోని హాస్టల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఎస్‌సి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఏడాది తమ హాస్టల్లో చదివిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి హాస్టల్‌కు 55శాతం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువు పేదరికానికి అడ్డుకాకూడదని రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజన సౌకర్యం, విద్యార్థుల విద్యకు కావాల్సిన సామాగ్రి ఉచితంగా ఇస్తుందన్నారు. తద్వారా ఎస్‌సి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన కోరారు.

## స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పెరిగిన ధరలు,పెట్టుబడులకు అనుగుణంగా రుణాలు ఇవ్వాలి



**దేవనకొండ, జూన్ 27, ప్రభాతవార్త** స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పెరిగిన ధరలు, పెట్టుబడులకు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం నర్సారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రైతు సంఘం ఆద్వర్యంలో ఖరీఫ్‌లో రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సబ్సీడీల ద్వారా రావాల్సిన విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ రుణాలు సక్రమంగా ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం నందు ఆర్ఐ వెంకటేశ్వర్లుని కలిసి సిపిఐ, ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో వినతిపత్రంం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలై నెలరోజుల నుండి వర్షాలు కురుస్తున్నా ప్రభుత్వం ఈ ఏడాది రైతులకు సరిపడినంత విత్తనాలు ఇవ్వలేదని 90శాతం సబ్సీడీపై విత్తనాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేసినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. అంతేకాక కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి మామూలు రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సీడీలు, పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిరుపయోగంగా ఉన్నాయని ఉమ్మడి జిల్లాలో 106చెరువులకు నీరు నింపాలనే పథకం అర్థాంతరంగా ఆగిపోయిందని కావున తక్షణమే నీటి పారుదల ప్రాజెక్టులకు నూతన ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జింకలు రైతుల పంటలను నాశనం చేస్తున్నాయని జింకలు పొలాల్లోకి రాకుండ జింకల పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో నకిలీ విత్తనాల వ్యాపారం గత అనేక సంవత్సరాలుగా జరుగుతున్నా ఏ ప్రభుత్వం వచ్చిన దీనిని అరికట్టడంలో వ్యవసాయ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు రాజశేఖర్, తుకారాం, ఈరన్న, ఉరుకుందు, తిక్కయ్య, వీరాంజనేయులు, మద్దిలేటి, భూపేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్27, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ఈ పజ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్దరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేసారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పితాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## పండ్లతోటలు సాగు చేసుకునే రైతులను గుర్తించండి



దేవనకొండ, జూన్ 27, ప్రభాతవార్త మండలంలో పండ్లతోటలు సాగు చేసుకునే రైతులను గుర్తించాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక సిఎల్ఆర్‌సి భవనంలో శ్రీయుత పథక సంచాలకులు క్లస్టర్ లెవెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం హార్టికల్చర్ కింద ఇస్తున్న పండ్లతోటలు సాగు చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పండ్లతోటలు సాగు చేయడం వల్ల పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపిడి పక్కీరప్ప, ప్లాంటేషన్ మేనేజర్ నందకుమార్, పత్తికొండ క్లస్టర్ ఏపిఓస్ జెఈ మరియు టిఏలు పాల్గొన్నారు.

# రైలులో మరిచిపోయిన ప్రయాణికుల సొమ్ము అందజేత

**- ఆర్‌పీఎఫ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసిన ప్రయాణికులు**



**ఆదోనిలీగల్, జూన్27, ప్రభాతవార్త;** రైలే ్వ ప్రయాణణకుల సంక్షేమమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న రైలే ్వ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది తమదైనశైలిలో సక్రమంగా విధులు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. రైలే ్వ భద్రతే తన ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న ఆదోని రైలే ్వ ఆర్‌పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ ప్రయాణికులు పోగొట్టుకున్న సొమ్మును బాధితులకు అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... గురువారం తెల్లవారుజామున బసవ ఎక్స్‌ప్రెస్ రైలు నంబర్ 17307లో ఆదోని పట్టణానికి చెందినవాసులు మణిశెట్టి , రజిని దొడ్డబల్లాపూర్ నుంచి ఆదోనికి వస్తున్ననరు. ఆమె బసవ ట్రైన్‌లో ఎస్-1 కోచ్‌లో సీటు నంబర్ 65లో ప్రయాణిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె ఆదోనిలో రైలు రాగానే తన సీట్లో ఉన్న బ్యాగులు మరిచిపోయి దిగింది. వెంటనే రైలే ్వ ప్రొటెక్షన్ ఎస్ఐ లక్ష్మణ్‌కు ఈ విషయాన్ని తెలియజేసింది. తక్షణమే స్పందించిన సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ రాయచూర్ రైలే ్వ స్టేషన్ ఆర్‌పీఎఫ్‌కు ఫోన్ చేశారు. బసవ ట్రైన్ రాగానే రాయచూరులో స్లీపర్ ఎస్-1 కోచ్‌లో సీటు నంబర్ 65లో చెక్ చేయగా బాధితుల బ్యాగులు అక్కడే ఉన్నాయి. వెంటనే ఆ రైలే ్వ ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ నవీన్‌బాబు క్షుణ్ణంగా అన్ని పరిశీలించి ఆదోని సబ్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు ఆదోని బాధితులను రాయచూరుకు పిలిపించి వారి బ్యాగులు వారికి అప్పజెప్పారు. ఇందులో రూ.10 వేలు విలువల గల రెడ్‌మీ సెల్‌ఫోన్, రెండు తులాల బంగారు చైన్, రూ.1000 నగదు ఉన్నట్లు ఆర్‌పీఎఫ్ సిబ్బంది పేర్కొన్ననరు. పోగొట్టుకొనిన తమ సొమ్మును తమకు అప్పగించినందుకు ఆదోని రైలే ్వ ఎస్ఐ లక్ష్మణ్‌కు, రాయచూరు పోలీసు కానిస్టేబుల్ నవీన్‌బాబులకు బాధితులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదోని ఆర్‌పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రైలే ్వ ప్రయాణికుల కోసం ఆస్తుల భద్రత కోసం తమ విధులు తాము అంకితభావంతో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏదేమి ఏమైనా రైలే ్వ ప్రయాణికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు.

# 27 జనసేన విజయోత్సవ సంబరాలు



**అవుకు, జూన్ 27, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డియే కూటమి విజయం సాధించిన సందర్భంగా మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటి అయిన సందర్భంగా గురువారం అవుకు మండల జనసేన నాయకులు అజిత్‌రెడ్డి అద్వర్యంలో విజయోత ్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. అవుకు పట్టణంలో మరియు రామాపురం గ్రామంలో డీజేలతో జనసేన కార్యకర్తలు జనసేన జెండాలను ఎగురవేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మీరు ఏవరి తాలూక డిప్యూటి సిఎం గారి తాలూక బాబులకే బాబు కళ్యాణ్‌బాబు మనల్ని ఏవ్రా అపేది జై జనసేన, జై కూటమి, జై టిడిపి, జై ఎన్డియే వంటి నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మార్పు మొదలయిందని జనసేన పార్టీ స్థాపించినప్పుడు లీడర్లు లేరని జనసైనికులు మాత్రమే ఉన్నారని జనసైనికులు కొన్ని లక్షల మంది యువత రూపంలో ఉన్నారని కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే యువత జనసేనలో ఉన్నారని జనసైనికులకు పవన్ కళ్యాణ్ తప్ప ఏవరు తెలియదని వారు తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసిన 21 అసెంబ్లీస్థానాల్లో, 2 ఎంపీ స్థానాల్లో గెలిచి సత్తా చాటిన పార్టీ జనసేన మాత్రమే అని ఇలాంటి ఘనత సాధించడం దేశ చరి త్రలోనే ప్రధమమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎవి ప్రసాద్, ఎంసి రాము, ఏ చిన్న, మనోజ్, శంకరుడు, మహేశ్వర్‌రెడ్డి,చర్లోపల్లి టిడిపి బాబు, శివ కృష్ణ, సుధీర్, సృజిన్ మరియు జనసేన కార్యకర్త లు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అధ్యుడు సాహు మహారాజ్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 27, ప్రభాతవార్తః** బీసీ రిజర్వేషన్లకు అధ్యుడు సాహు మహారాజ్ అని బిసి రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుబత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు. బీసీ భవన్‌లో చత్రపతి సాహు మహారాజ్ 150 జయంతి సందర ్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చత్రపతి సాహుమహారాజ్ జూన్ 26 1902లో జన్మించారు. మహారాష్ట్రలోని కోల్లాపూర్ సంస్థానానికి రాజుగా ఉన్న కాంలో 50 శాతం రిజర్వేషన్లు అమలు పరిచిన మహానీయుడు చత్రపతి సాహు మహారాజు తొలివ్యక్తిగా కీర్తించబడ్డారన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే బిసిలకు దళితులకు రిజర్వేషన్లు ఉండాలని తన సంస్థానంలో ప్రవేశపెట్టి అగ్రకుల అధిపత్యాన్ని అనాడే వ్యతిరేకించిన గొప్ప సంఘసంస్కర్త సాహు మహారాజు అన్నారు. కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షులు దేవపూజ ధనుంజయ ఆచారి, చంద్రకళా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిపల్లె కేవీకేకు ఉత్తమ అవార్డు



**బనగానపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:**

పట్టణంలోని గుత్తిరోడ్డులో గల యాగంటిపల్లె కృషివిజ్ఞానక కేంద్రానికి ఉత్తమ కేవీకే అవార్డు దక్కిందని యాగంటిపల్లె కృషివిజ్ఞా ్న కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ జి.ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, వ్యవసాయ సాంకేతికత పరిశోధన మరియు వినియోగ సంస్థ తరుపున 2023-2024 సంవత్స రానికి గాను జోనల్‌లో గల 72 కేవీకేల్లో ఉత్తమ కేవీకే అవార్డు యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రానికి దక్కిందని ఆమె తెలిపారు. ఈనెల 25 నుండి 27 వరకు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వి.ఆర్.గూడెం మరియు జాతీయ పొగాకు పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర ్యంలో రాజమండ్రిలో జోన్-10(ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు, పాండిచ్చేరి) కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక సమావేశం జరిగిందనా ్నరు. మూడు రోజులు జరిగిన ఈ సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ, పాండిచ్చేరి మరియు తమిళనాడు రాష్ట్రాల కేవీకేలు 2023-2024 సంవత్స రంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల ప్రగతిని గురించి వివరించారు. యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం వారు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలకుగాను వివిధ పంటల్లో రైతుల ఆదాయం పెంచే దిశగా నాణ్యమైన విత్తనాలు అందించడం, నారు, మొక్కలను పెంచే సదుపాయం, భూసార పరీక్ష ద్వారా ఎరువుల యాజమాన్యాన్ని ప్రోత్స హించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఇందులో నాలుగు రాష్ట్రాలకు గాను ఐ.సి.ఏ.ఆర్ ఆటారి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా చేతుల మీదుగా యాగంటిపల్లె ఉత్తమ కృషి విజ్ఞాన కేంద్రంగా అవార్డు అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకు ప్రోత్స హించిన సెక్రటరీ పెండేకంటి బాలాజి మరియు శాస్త్రవేత్తల సమిష్టి కృషి వల్ల ఈ అవార్డు దక్కిందని ఆమె తెలియజేశారు. ఈ సమావేశానికి హైదరాబాద్‌లోని జాతీయ నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మత్తూరు, హైదరాబాద్‌లోని ఐ.సి.ఏ.ఆర్. డైరెక్టర్ ఆటారి, నాలుగు రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాల విస్తరణ సంచాలకులు, ఆటారి శాస్త్రవేత్తలు మరియు నాలుగు రాష్ట్రాల కృషివిజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారన్నారు.

# టీబీ నివారణకు బీసీజీ వ్యాక్సినేషన్ వేయించుకోవాలి



**బనగానపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** టీబీ వ్యాధి నివారణకు బీసీజీ వ్యాక్సి నేషన్ వేయించుకోవాలని అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సి.హెచ్.శివశంకరుడు సూచించారు. గురువారం మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పట్టణంలోని 16వ వార్డు రాంభూపాల్‌నగర్‌లో 18 సంవత్స రాల నుండి 60 సంవత్స రాలలోపు వారికి క్షయ, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, టీబీ మందులు వాడే వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, ఇతరులకు ప్రతిఒక్కరికి అడల్ట్ బీసీజీ వ్యాక్సి నేషన్ కార్యక్రమం శివశంకరుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పట్టణ శివార్లలోని రవ్వలకొండ సమీపంలో ఏపీ మోడల్ బాలికల స్కూల్, మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ బాయ్స్ హాస్టల్ నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చేటటువంటి జ్వరం, దగ్గు, జలుబు మరియు వాంతులు, విరేచనాలు మొదలగు సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఆరోగ్య కార్యకర్త గ్రేసమ్మ, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 30న వామ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**- ఎన్‌ఆర్‌ఐ నగేష్ కాకుబాల్**

**ఆదోనిలీగల్, జూన్27, ప్రభాతవార్త;** వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రి, ఆరోగ్యశ్రీ సౌజన్యంతో ఈనెల 30వ తేదీన పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్‌లోని హరళయ్యస్వామి ఆలయం వద్ద ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఆర్‌ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాళ్ నగేష్, ఆదోని పట్టణ వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడారు. అవసరమైనవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. కంటికి సంబంధించిన పరీక్షలు చేసి డాక్టర్ల సిఫారసు మేరకు ఆరోగ్యశ్రీ సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు ఆదోనిలో నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు అవసరమైన వారికి డాక్టర్ల సలహాల మేరకు నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో గతంలో కూడా వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. అలాగే సంతానం లేని వారికి ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో వామ్ అధ్యక్ష కార్యదర్శులు నాయకంటి రఘు, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, ఎన్.శ్రీదేవి, కోశాధికారి డి.అనూష తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో వరంగల్‌ను..విజయవంతం చేయాలి

**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ**



**ఆలూరు,జూన్ 27,ప్రభాతవార్త :** జూలై 7న జరిగే హలో మాదిగ..చలో వరంగల్..సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7వ తేదీన హలో మాదిగ చలో వరంగల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి మండలం,ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షుడు చిన్నంగి రాజశేఖర్,సీనియర్ నాయకులు ఆలూరు సుధాకర్,హొళగుంద మండల అధ్యక్షుడు హెబ్బటం పక్కీరప్ప,డివిజన్ నాయకులు గంగాధర్,మల్లి,చిప్పగిరి మండల అధ్యక్షుడు జియస్ నెట్టికంటయ్య,హాలహర్వి మండల అధ్యక్షుడు మల్లయ్య, ఉపాధ్యక్షురాలు కెంచమ్మ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలరాజు,హులేబీడు ఈరప్ప,ఇస్వి శేకప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలి



**ఆదోని రూరల్,జూన్ 27,ప్రభాతవార్త :** ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప అన్నారు. గురువారం స్థానిక ఎస్‌టియు భవన్ నందు ఆదోని,కౌతాళం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం ఎస్‌టియు ఆదోని మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహదేవప్ప మాట్లాడుతూ విద్యాశాఖలో ఉపాధ్యాయులపై ఉన్న వివిధ రకాల యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. ఇప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల నుండి ప్రధానోపాధ్యాయులకు ఫోన్లు చేస్తున్నారన్నారు. ఈ యాప్‌ల భారం ద్వారా విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరిగి విద్యాభోదనకు ఆటంకం కలుగుతుందని వాపోయారు. ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి యంసి సుంకన్న మాట్లాడుతూ నూతన ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి ఉపాధ్యాయ,విద్యార్థి నిష్పత్తికనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ నూతన డిఎస్‌సిలో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌టియు మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ,కౌతాళం మండల నాయకులు అంజినయ్య, కోటేశ్వరయ్య,ఎస్‌టియు సీనియర్ నాయకులు సూర్యుడు,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థుల మనసులో చెరగని ముద్ర వేసుకోవాలి



**మంత్రాలయం,జూన్ 27,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధా ్యయులుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో విధ్యార్థుల మనసులో తాము బోధించే పాఠాలతో చెరగని ముద్ర వేసుకోవాలని అటువంటి వారే ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలుస్తారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హంపయ్య అన్నారు.గురువారం స్థానిక పాఠశాల ఆవరణలో సోషల్ టీచర్ చంద్రకళావతమ్మ పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ చంద్రకళావతమ్మకు ఉపాధ్యాయ వృత్తిపై మక్కువ ఎక్కువన్నారు.ఒకప్పుడు ఓ ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ టీచర్‌గా మారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం పాఠశాలలో పదవీ విరమణ చేయడం చాలా అదృష్టమన్నారు.అనంతరం టీచర్‌గా ఆమె చేసిన సేవలను కొనియాడారు. చంద్రకళావతమ్మ,భర్త కృష్ణగౌడ్‌లను దుశ్శాలువా,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామన్న,విఠోబారావు,చంద్రశేఖర్,నాగభూషణం,గోపాల్,బసవరాజు, సత్యనారాయణ,ఈరన్న, హరి,శ్రీనివాసులు,రామకృష్ణ,అనూరాధ,సంధ్యారాణి, సువర్ణ,పుష్పలత, ఉమామహేశ్వరి,సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కారు ఢీ - తృటిలో తప్పిన పెనుప్రమాదం

**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:** పట్టణ నుండి కర్నూలు వెళ్లు రహదారిలోని అయ్యలచెరువులో గురువారం ట్రాక్టర్, కారు ఢీకొన్న ప్రమాదంలో తృటిలో పెనుప్రమాదం తప్పింది. నాపరాయి లోడుతో వెలుతున్న ట్రాక్టర్‌ను కారు ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అయితే కారులో ప్రయాణించేవారికి గాని, ట్రాక్టర్‌లో ఉన్న వారికిగాని ఎలాంటి గాయాలు జరగకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు పరిశుభ్రతే ప్రాముఖ్యం - జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు



**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:** వర్షాకాలం మొదలవ్వడంతో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రతే ప్రాముఖ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు అన్నారు. గురువారం ఆయనతోపాటు జిల్లా సహాయ అధికారి వరప్రసాద్ రెడ్డి, స్థానిక వైద్యులు బోయపేట, వడ్డెగిరి, బుడగజంగాలపేటల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి కుంటలు లేకుండా చూసుకోవాలని, నీటి గచ్చులలో లార్వా ఉత్పత్తి కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమ పుట్టకుండా చూసుకోవాలని పొరపాటున పుడితే కుట్టకుండా చూసుకోవాలని హితవు పలికారు. వీటి నివారణకు అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని నగర పంచాయితీ కమిషనర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. వారితోపాటు స్థానిక వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ నాయకులు



**చాగలమర్రి, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం.రామనరసింహారెడ్డి, కె.మోహన్‌రెడ్డిలు ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియను ఆమె నివాసంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమస్యల పై ఎమ్మెల్యేతో చర్చించడం జరిగిందని సమస్యల పరిష్కారానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. భూమా అఖిలప్రియ సహకారంతో గ్రామంలోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు.

# వ్యక్తి మృతి పై అనుమానస్పద కేసు

**చాగలమర్రి, జూన్ 27, ప్రభాతవార్త:** చాగలమర్రి గ్రామానికి చెందిన ముల్లా సయ్యద్ అబ్దుల్ మునాఫ్(25) అనే వ్యక్తి ఈనెల 16వ తేదిన తన ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయిన సంఘటనలో అనుమానస్పద కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమణయ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి భార్య రిజ్వానా తన భర్త మృతి పై అనుమానం ఉందని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి స్థానిక అరాఫ్ మసీదు దగ్గర గల స్మశానవాటికలో ముల్లా సయ్యద్ అబ్దుల్ మునాఫ్‌ను ఖననం చేసిన శవాన్ని తహసీల్దార్ సమక్షంలో నంద్యాల మెడికల్ కాలేజికి చెందిన వైద్యబృందంచే బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించి నివేదికను పై అధికారులకు పంపడం జరిగిందన్నారు.

# మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని సన్మానించిన మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి



**బనగానపల్లెరూరల్, జూన్ 27, ప్రభాతవార్త:** రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రిగా బీసీ జనార్దన్‌రెడ్డి బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలను స్వీకరించిన విషయం విదితమే. గురువారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి బనగానపల్లెకు చేరుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వల్లంపాడు మాజీ సర ్పంచ్ భుజూటి నారాయణరెడ్డి, తేదేపా నాయకులు లక్ష్మిరెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు మంత్రిని బీసీ జనార్దన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి మాట్లాడుతూ వల్లంపాడు గ్రామ అభివృద్ధి కొరకు పలు నివేదికలు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా దానికి మంత్రి సానుకూలంగా స ్పందించినట్లు నారాయణరెడ్డి తెలిపారు.

# కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలి



**కొత్తపల్లి,జూన్ 27,ప్రభాతవార్త:** ఇతర రైతుల నుండి భూములను కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తప్పని సరిగా కౌలు కార్డు తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి, గువ్వలకుంట్లలలోని రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాలలో నిల్వ ఉన్న ఎరువులను, వాటి రికార్డులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పొలం కౌలుకు తీసుకున్న రైతులు రైతు భరోసా కేంద్రం వద్ద కార్డులు తీసుకోవాలన్నారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు ఇబ్బందులు పడవలసిన అవసరంలేదన్నారు. దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఓ మహేష్, వి.ఆర్ఓ. చంద్రశేఖర్, రైతు భరోసా సిబ్బంది జాహిద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వేణుగోపాల్‌రాజుకు ఉత్తమ పురస్కారం



**మంత్రాలయం, జూన్ 27, ప్రభాతవార్త:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిఘా విభాగంలో మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గాల నుండి క్రియాశీలకంగా పనిచేసిన ఎస్‌బి(స్పెషల్ బ్రాంచ్) ఎస్ఐ వేణుగోపాల్‌రాజు సేవలను గుర్తించి గురువారం ఎస్‌పి కృష్ణకాంత్ ఉత్తమ పురస్కారం అందజేశారు. భవిష్యత్‌లో వేణుగోపాల్‌రాజు మరిన్ని ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఎస్‌పి ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి నాగరాజు, ఏఆర్ అడిషనల్ ఎస్‌పి మహేష్‌కుమార్, కోసిగి సిఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో ప్రతి పౌరుడి రక్షణ నా భాద్యత

### :- ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని, జూన్ 27, ప్రభాతవార్త :** ఆదోనిలో ప్రతి పౌరుడి రక్షణ నా భాద్యత అని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. గురువారం గ్రౌండ్‌నట్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే పార్థసారథిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వారి వ్యాపారంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అందులో ముఖ్యంగా మా వ్యాపారంలో భాగంగా లారీ బాడుగలకు సంబంధించిన సమస్య, వైఎంకె నల్లగేట్ దగ్గర అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం కొరకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అతిత్వరలో లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ మరియు గ్రౌండ్ నట్ వ్యాపారస్తులు అందరు కలిసి సమావేశం ఏర్పాటు చేసి అక్కడే సమస్యలు పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు. అలాగే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే ప్రతి వ్యాపారస్తుడు నిజాయితీగా వినియోగదారులను ఇబ్బంది పెట్టకుండ మీరు వ్యాపారం చేయాలని, మీకు ఏ కష్టం వచ్చినా ఖచ్చితంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు సరణప్ప, తాతప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి



**ఆలూరు, జూన్ 27, ప్రభాతవార్త :** చిన్న, సన్నకారు రైతులకు పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని పిడి అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఆలూరు పట్టణంలోని క్లస్టర్‌లో ఏపిఓ, ఈసిలు, టెక్నికల్ అసిస్టెంట్లతో పిడి అమర్‌నాథ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వందశాతం ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ల వారిగా చేయవలసిన టార్గెట్ మరియు సాధించిన ఫలితాలను సమీక్షించారు. ఉపాధి హామీ పథకంలో నీటి వసతి ఉన్న రైతులకు మరియు నీటి వసతి లేని రైతులకు కూడా పండ్ల తోటలు పెంచుకునే అవకాశం ఉందని తెలియజేశారు. ఆలూరు క్లస్టర్‌లోని ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల్లోని గ్రామాల్లో 2వేల ఎకరాల వరకు పండ్లతోటలు రైతులకు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆలూరు గ్రామ నర్సరీలో ఉన్న 3వేల మునగ మొక్కలను ప్రతి గ్రామానికి ఇంటి ఆవరణలో నాటుకోవడానికి పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి, ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్, సిఎల్ఆర్‌సి కోర్సు డైరెక్టర్ సురేష్‌బాబు, ఆలూరు క్లస్టర్ సిబ్బంది, ఏపిఓలు, ఈసిలు, టిఏలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వైసిపి నాయకులు



**ఆదోని, జూన్ 27, ప్రభాతవార్త :** మండిగిరి పంచాయతీ నుండి వైసిపి పార్టీ నాయకులు కె ఉలిగప్ప ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వైసిపి నాయకులు కె ఉల్లిగప్పతో పాటు వారి సన్నిహితులు దాదాపు 15కుటుంబాలు భారతీయ జనతా పార్టీ మండగిరి నాయకులు మహేష్ నాయిక్, నాగేష్‌ల ఆధ్వర్యంలో బిజెపి సిద్ధాంతాలు నచ్చి బిజెపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్థసారథి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఉలిగప్ప మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరామన్నారు. పార్థసారథి కనీవినీ ఎరుగని రీతిలో ప్రజల్లో మంచి నిజాయితీ గల నాయకునిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆదోనిలో గత ఎమ్మెల్యే కబ్జా పాలన నుండి నచ్చక, నియంత పాలన నుండి ఆదోనిని విముక్తి చేసిన నాయకుడు ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని నంద్యాల రహదారిలో కొలువైన శ్రీ అయ్యప్పస్వామి ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వాహకులు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి మాలాధారులలోని గురుస్వాములు, మాలాధారులు స్వామివారి కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. అనంతరం సాయంకాలం ప్రత్యేకంగా అలంకరించిన రథం పై స్వామివారు పట్టణ పురవీధుల గుండా భక్తులకు దర్శనమివ్వడం జరిగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయులయ్యారు.

## శ్రీదేవి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, జూన్ 27, ప్రభాత వార్త:** ఆళ్లగడ్డ పట్టణంలో రెండురోజుల క్రితం దారుణ హత్యకు గురయిన టిడిపి కార్యకర్త అట్ల శ్రీదేవి అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, ఎమ్మెల్యే భర్త బార్గవ్‌రాంలు పాల్గొన్నారు. అంత్యక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# చిరుత నుండి ప్రాణ రక్షణ కోసం రోడ్డు ఎక్కిన గిరిజనులు

**: భయాందోళనలో పచ్చర్ల గిరిజనులు : దినగండము నూరేళ్లుగా జీవనము**

**మహిళను మింగిన కూడా మిన్నకున్న అటవీ శాఖ అధికారులు?**





**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** నల్లమల అటవీ ప్రాంతములో చిరుత మహిళనుమింగిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగసంచలనము రేపుతుంది. మహిళను తలను మింగి మొండెమును వదిలి వెల్లిన చిరుతను పట్టు కోవడములో అటవీశాఖ నిర్లక్ష్యం వహిస్తున్నారని తాము దినగుండము నూరేళ్లుగా భిక్కు బిక్కు మంటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాత్రిళ్ల జాగారము చేస్తున్నామని పచ్చర్ల గిరిజనుల అంటున్నారు. వివరాలోకి వెళ్లితే శిరువెల్ల మండలంలోని నల్లమల అటవీ ప్రాంతములోఉన్న పచ్చర్ల గ్రామ మాజీ ఉపసర్పంచు మెహరున్నీసా కట్టె కోసవ అడవిలోకి వెళ్లడము జరిగింది. అయితే కట్టెలకు వెల్లిన మెహరున్నీసా సాయంత్రము అయిన రాక పోవడముతో అనుమానము కలిగి కుటుంబ సభ్యులు అడవిలోకి వెళ్లి వెతుకగా అక్కడ మహరున్నీసా మొండము మాత్రమే మిగిలి తల బాగము లేక కింద పడ ఉండటాని గమని ంచి పోలీసులకు సమాచారము అందించారు. చిరుత పులి అమె తలను మింగి వేసిందని వాపోయారు. అయితే మృతురాలు మరణించక రెండు రోజుల ముందు అమె ఇంట్లోకి చిరుత వచ్చి మృతురాలు చెల్లెని గోరకలతో బరికి వెల్లిందని గిరిజనులు అంటున్నారు. అలాగే అదే చిరుత మహానంది దేవాలయ ప్రాంగణములో రాత్రి 2.15 నిమిషాల ప్రాంతాములో వచ్చి 5నిమిషాలు దేవాలయం ప్రాంగములో పడుకుని వెల్లినట్లు సిసిపుటేజ్ ద్వారా తెలుస్తోంది. మరి ఇందత జరిగుతున్న అటవీ శాఖ అధికారులు ఎందకు నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనుల వాపోతున్నారు. దానిని నిరసిస్తూ గురువారము ఉదయం జాతీయ రహదారిపైన దర్నా చేపట్టారు. మాప్రాణాలకు రక్షణ కల్పించాలని మేము పచ్చర్ల వదలి వెళ్లాలా అంటు రోడ్డు మీ బైటాయించారు. అయితే అటవీ శాఖ అధికారులు చిరుత కోసం గాలిస్తున్నారు. కాని గిరిజనులు మాత్రమే దినగుండము నూరు సంవత్సరాలు గడుపుతున్నామని అంటున్నారు. మరి ఇంత జరుగుతునా ్న అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అదేవుడికే ఎరుక చిరుతను బందించలేక పోతే మనుషుల ప్రాణాలకు అలవాటు పడిని పులి రోజుకు ఒకరి మింగుతుందని వారు రోదిస్తున్నారు. దీనికి అటవీ శాఖ ఉన్నతాదికారులు అడవిని జల్లెడ పట్టి చిరుతను బందించాల్సి న అవరము ఎంతేన ఉంది.

## హోటళ్లు, రెస్టారెంట్‌లను పరిశుభ్రంగా ఉంచుకొండి

### - నాణ్యమైన సరుకులతో ఆహార పదార్థాలు తయారు చేయండి

### - జాయింట్ కలెక్టరు టి రాహుల్ కుమార్‌రెడ్డి



**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజల ఆరోగ్య దృష్ట్యా వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులను దృష్టిలో వుంచుకొని హోటళ్లు, రెస్టారెంట్‌లు ఇతర తినుబండారాల విక్రయశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్ రెడ్డి గురువారం తెలిపారు. ముఖ్యంగా వంట గదుల్లో క్రిమి కీటకాలు ప్రవేశించకుండా నియంత్రణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తయారు చేసిన ఆహార పదార్థాలను ఓపెన్‌గా ఉంచకుండా మూతలను కప్పివుంచాలన్నారు. శాఖాహార, మాంసహార పదార్థాల తయారీలో నాశిరకం ముడిసరుకులు కృత్రిమ రసాయనరంగులు టెస్టింగ్‌సాల్ట్ తదితర పదార్థాలు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన మేలురకమైన ముడిసరుకులను ఆహారపదార్థాల తయారీకి వినియోగించాలని ఆయన సూచించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఫ్రీజ్‌లో నిల్వచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సురక్షిత మంచినీటితో పాటు వేడి వేడిగా ఉన్నఆహార పదార్థాలను సప్లయి చేయాలని సూచించారు. హోటల్స్ రెస్టారెంట్లలో పనిచేసే సిబ్బందికి హెడ్‌క్యాప్స్, యూనిఫాం తప్పక ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటల్స్ రెస్టారెంట్ల ఎఫ్ఎస్ఎస్ఎఐ ఫుడ్ లైసెన్స్ కౌంటర్ నందు వినియోగదారులందరికి కనబడే విధంగా ప్రదర్శించాలన్నారు. లైసెన్స్ లేని యెడల ఎఫ్ఎస్ఎస్ఏఐ యాక్టు 2006 చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని జేసి తెలిపారు. ఆహార పదార్థాలు కల్తీన చెడిపోయినా వాసన కలిగిన నిబంధనలు పాటించని హోటల్స్ రెస్టారెంట్‌ల వివరాలను జిల్లా ఆహార భద్రత కార్యాలయం డోర్ నం.28-14-66 రైల్వేస్టేషన్‌రోడ్డు 25వ వార్డు సచివాలయం వద్ద నూనెపల్లె నంద్యాల జిల్లా వారికి లిఖీత పూర్వకంగా ఫిర్యాదు చేసినా లేదా 9441439787, 9441114429, 9494937578కు కాల్స్‌చేసినా చట్టపరంగా సంబంధిత సంస్థలు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టరు పేర్కొన్నారు.

## ఎంబిబిఎస్ ఫీజు నామమాత్రం ఫీజు

### - 120 ఏళ్ళ చరిత్ర మెడికల్ కళాశాల విశిష్టత తెలుసుకుందామా?

### - ఎంబిబిఎస్ చదివేవారికి ఎంతో ఉపయోగకరం



**నంద్యాల విద్య, జూన్ 27, ప్రభాతవార్తః** మనదేశంలో వందల ఏళ్ళ చరిత్ర గల టాప్ మెడికల్‌కళాశాలల్లో ఎంబిబిఎస్ ఫీసు నామమాత్రంగానే ఉంటూ ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో టాప్‌లో ఉన్న ఆ ప్రైవేట్ మెడికల్ కళాశాల ప్రతే ్యకతలు తెలుసుకుందాం. తమిళనాడులోని ఎలూరులో ఉన్న క్రిస్టియన్ మెడికల్ కళాశాల ఓ నామమాత్రపు ఫీజుతో విద్యార్థులకు ఎంబిబిఎస్ సీటు లభించడం విశేషం. ఈకళాశాల యొక్క ప్రత్యేకతలు తెలుసుకుందాం. దేశంలో మెడికల్ కోర్సులు చదవడం అంత ఈజీకాదు. ప్రవేట్ కళాశాలల్లో చదవాలంటే చాల డబ్బు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబిబిఎస్ కోర్సుల్లో ప్రవేశం పొందడం చాల కష్టం. నీట్ ఎగ్జామ్‌లో క్వాలిఫై అయి టాప్ ర్యాంకు తెచ్చుకోవడం అందరికి సాధ్యం కాదు. అందుకే చాల మందికి అడ్మిషన్లు రావు. లక్షలు ఖర్చుపెట్టి మెడికల్ కళాశాల్లో మేనేజ్‌మెంటు సీట్లు తెచ్చుకోవడం ఆర్థికంగా చాల కష్టంతో కూడుకున్న పని నేషనల్ మెడికల్ కమిషన్‌ప్రకారం దేశవ్యాప్తంగా 356 ప్రభుత్వ, 320 ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,06,334 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 23 లక్షల మంది విద్యార్థులు నీట్ యూజీ ఎగ్జామ్‌కు రిజిష్టర్ చేసుకున్నారు. చాల మంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాల వైప మొగ్గుచూపుతున్నారు. వీటిలో క్రిస్టియన్ మెడికల్ కళాశాల ప్రత్యేకమైంది. ఎంబిబిఎస్ కోర్సుకు ఫీజులు చాల తక్కువగా ఉంటాయి. దేశంలో క్రిస్టియన్ మెడికల్ కళాశాలకు మంచి పేరువుంది. నివేదికల ప్రకారం ఇక్కడ విద్యార్థులకు యాన్వల్ టూషన్ ఫీజు రూ.3 వేలు మాత్రమే ఉంటుందని, అడ్మిషన్ సమయంలో రూ.8,800లు చెలి ంచాలని సూచిస్తున్నారు. క్రిస్టియన్ మెడికల్ కళాశాలకు 1900 సంవత ్సరంలో డా.యిడా సోఫియాస్కడర్ స్థాపించారు. ఆమె భారతదేశంలో పనిచేసిన యునైటెడ్ స్టేట్‌లోని డచ్ రిఫార్మ్‌డ్ చర్చికి చెందిన మెడికల్ మిషనరీ కూతురు. 1902లో మహిళల కోసం 40 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఈకళాశాలలో మెడికల్ నర్సింగ్ అనుబంధ రంగాల్లో 175 కంటే ఎక్కువ పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను కూడ అందిస్తున్నారు. ఈకళాశాలకు మెడికల్ కౌన్సిల్ గుర్తింపు కూడ ఉంది. దేశంలో ఇటువంటి విద్యాసంస్థలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చుని ప్రజాప్రతినిధులారా మీరు కూడ ఒక్కసారి అలోచించి ఉచిత విద ్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగంలో రౌండ్స్ నిర్వహించిన సూపరింటెండెంట్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 27, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజనవైద్యశాలలో ప్రతి గురువారం గ్రాండ్ రౌండ్స్‌లో భాగంగా పలు విభాగాలైన న్యూరో సర్జరీ, కార్డియాలజీ, యూరాలజీ, ఆర్థో ఓటి, ఈఎన్‌టి, న్యూ క్యాజువాలిటి ఓల్డ్ బ్లడ్ బ్యాంకు తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగాన్ని రౌండ్ నిర్వహించిన అనంతరం అక్కడున్న సిబ్బంది న్యూరో సర్జరీ ఐసియు-4 అక్సిజన్ బోర్డులు మరియు 4 ఎలక్ట్రిక్ సాకెట్లు ఫ్లోర్ టైల్స్ గురించి వివరించారు. అనంతరం ఏపీఎంఐడిసి ఇంజనీర్లతో మాట్లాడి టైల్స్‌కు సంబంధించి మరమ్మత్తులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఏపీఎంఐడిసి ఇంజనీర్లకు అదేశించారు. సింక్ మరియు పైప్ లైన్ సమస్యలు తెలిపారు. ప్లంబర్‌తో మాట్లాడి సమస్యను పూర్తి చేయాలని అదేశించారు. అసుపత్రిలో నీటి కులాలు దొంగతనం జరుగుతున్న వేళలో సెక్యూరిటి సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. సెక్యూరిటి ఇంచార్జీ ఏఎస్‌ఓకు మెమో జారీచేసినట్లు తెలిపారు. కొత్త క్యాజువాలిటి విభాగంలోని లైట్లు, మరియు ఫ్యాన్‌ల ఇన్‌స్టాలేషన్ మరమ్మత్తులు తద్వారా పూర్తిచేయాలని ఎలక్ట్రీషియన్ సిబ్బందికి అదేశించారు. ఈకార్యక్రమానికి సిఎస్ఆర్‌ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, ఎఆర్‌ఎంఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, సాయిత్రి బాయి, ఆసుప త్రిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా మోమిన్ షభాన



**ఆత్మకూరు జూన్27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా భారతీయ జనాతా పార్టీ అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో గురువారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో బిజెపి విస్తృత స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్‌గా మోమిన్ షభానను ఎంపిక చేసిన్నట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. ఈ సందర్భంగా మోమిన్ షభాన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోది మూడు సారులుగా ప్రధానమంత్రి ఎంపికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లాలో నెలకొన్న బిజెపి సమస్యలపై జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ కో కన్వీనర్‌గా ఎంపిక చేయడం హర్శించదగ విషయమన్నారు. నియోజకవర్గంలో బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అన్ని విదాలుగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంతో కలసి అభివృద్ధి సంక్షేమపథకాలపై ముందుకు వెళ్తాందని గుర్తు చేశారు. బిజెపి పార్టీలో ఈ అవకాశం రావడంతో జిల్లా పార్టీ నాయకులకు, రాష్ట్ర పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒకరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 30న మంత్రి బిసిజనార్ధనరెడ్డి కోవెలకుంట్లకు రాక



**కోవెలకుంట్ల, జూన్ 27, ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి ఈ నెల 30వ తేదిన కోవెలకుంట్ల వస్తున్నట్లు తెలుగు దేశం పార్టి యస్‌టిల నాయకుడు పెనుగొండ రాజశేఖరు చెప్పారు. సార్వత్రిక ఎన్నికలో అఖండ విజయం సాదించి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా మొదటి సారిగా కోవెలకుంట్ల పట్టణానికి వస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టికి నాయకులు ఎవరు లేక పోయిన వంటి చేతితో పట్టణంలో 3165 ఓట్ల మెజార్టీని బిసికి కట్టబెట్టారు. వైసిపిలో ఎంతో మంది నాయకులు ఉన్న తెలుగుదేశంలో నాయకులు లేక పోయిన ఓటర్లే నా బ్రాండు అని నమ్మిన బిసికి ఇక్కడి ఓటర్లు అయన నమ్మకానికి వమ్ము చేయకుండా అవతలు ఎంత మంది ఉన్న ఇక్కడ మీకు మేమున్నామంటు ఓట్లు వేసిన గెలిపించిన ఓటర్లకు కార్యకర్తలకు కృజ్ఞతలు చెప్పాడానికి మం త్రి 30వ తేదిన కోవెలకుంట్ల వస్తున్నట్లు చెప్పారు. అలాగే జూలై 2వ తేదిన సంజామలకు 3వ తేదిన కొలిమిగుండ్లకు, 4వ తేదిన బనగానపల్లెకు 5వ తేదిన అవుకు మండలానికి మంత్రి వస్తున్నట్టు రాజశేఖరు చెప్పారు.

## ఎంపిలను మర్యాదపూర్వకంగా కలిసిన బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి



**బనగానపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు కరీముల్లాలు బీజేపీ, టీడీపీ ఎంపిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరిని గురువారం ఢిల్లీలోని ఆమె నివాసంలో వారు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరిని ఢిల్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎంపిలు కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నిధులు తీసుకువచ్చి ఏపీ అభివృద్ధికి తమ వంతు పాటుపడతారని బీవీ సుబ్బారెడ్డి ఆకాంక్షించారు.

2తుగ్గలి :

## ఆదోని ఎమ్మెల్యేను కలిసిన టిడిపి నాయకులు



**తుగ్గలి, జూన్ 27, ప్రభాతవార్త :** తుగ్గలి మండలానికి చెందిన టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, రాతన మైరాముడుతో పాటు మరింత మంది టిడిపి నాయకులు ఆదోని బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని ఆదోని పట్టణంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువా, పూలమాలతో ఎమ్మెల్యేను సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.